17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 13 ఆగస్టు 2024 పేజీలు 8

## సహజ వనరుల్ని..

# కాపాడుకుంటాం



- గత ఐదేళ్ల పాలనలో సహజ వనరుల్ని దోచుకున్నారు
- శాస్త్ర సాంకేతికంగా మైనింగ్ శాఖను పటిష్ట పరిచేలా చర్యలు తీసుకుంటాం
- నేషనల్ మినరల్ ఎక్స్ ప్లోరేషన్ ట్రస్ట్ 6వ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అంతులేని సహజ వనరులున్నాయని, వాటిని రాష్ట్ర అభ్యున్నతికి వినియోగిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఢిల్లీలో కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి, అనుశాఖ సహాయమంత్రి డా.జితేంద్ర సింగ్, కేంద్ర మైనింగ్ శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దుబే ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మినరల్ ఎక్స్ ప్లోరేషన్ ట్రస్ట్ 6వ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి జ్ఞాపిక అందించి, శాలువాతో మంత్రి కొల్లు రవీంద్ర సత్కరించారు. ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన సహజ వనరులు, విభిన్నమైన ఖనిజ వనరులు ఉన్నాయని, వాటిని సరైన మార్గంలో వినియోగించుకుంటే రాష్ట్రం అభివృద్ధిలో దేశానికి మార్గదర్శిలా నిలుస్తుందని అన్నారు. వనడియం, టైటానియం, నికెల్, ఫోస్ఫోరైట్, ఫాస్ఫేట్, మిగతా 2లో...

## ఉపాధి హామి.. రెవెన్యూ సదస్సులు..





### ఇ-పంట నమోదుల పై ప్రత్యేక దృష్టి పెట్టండి..
### క్షేత్ర స్థాయి అధికారుల సమన్వయంతో గ్రీవెన్స్‌ను పరిష్కరించండి..
### బడిమానిన పిల్లలను గుర్తించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టండి
### జిల్లా కలెక్టర్ డా. జి. సృజన

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉపాధి హామి పనుల నిర్వహణలో లక్ష్యాల సాధన, రెవెన్యూ సదస్సుల నిర్వహణ ఇ పంట నమోదు లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, శాఖల సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, బడిమానిన పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన జిల్లా అధికారులకు సూచించారు. ఉపాధి హామి, రెవెన్యూ సదస్సులు, గ్రీవెన్స్ పరిష్కారం, డ్రాప్ అవుట్ పిల్లల గుర్తింపు, ఇ-పంట, హౌసింగ్, విలేజ్ డవలప్‌మెంట్ ప్లాన్, తదితర అంశాలపై సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. సృజన నగరంలోని ఆమె విడిది కార్యాలయం నుండి జిల్లా అధికారులతో కలిసి డివిజన్ మండల స్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామి పనుల నిర్వహణలో నిర్దేశించిన లక్ష్యాల సాధనపై క్షేత్ర స్థాయి అధికారులు మరింత దృష్ట సారించాలన్నారు. ఈనెల 16వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల ను 2లో

## • అంతర్గత రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



### గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం, ఆగస్టు 12, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని పట్టణాలు గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు సోమవారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. మిగతా 2లో



## రాజకీయాల్లో నైతిక విలువలకు కట్టుబడి ఉండాలి

8

# రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్‌లు

### చేనేత వస్త్రాల అమ్మకమే లక్ష్యం : రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** చేనేత వస్త్రాల అమ్మకమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్ లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. నగరంలోని మారిస్ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎగ్జిబిషన్ లో ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి నేతన్నలను పలుకరించారు. ఏయే రాష్ట్రాల నుంచి వచ్చి స్టాళ్లు ఏర్పాటు చేశారు.. రోజూ ఎంత మేర అమ్మకాలు అని మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. ఈ నెల ఏడో తేదీన గాంధీ బునకర్ మేళా పేరుతో చేనేత వస్త్ర ప్రదర్శనను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. ఈ వస్త్ర ప్రదర్శన ఈ నెల 20 తేదీ వరకు నిర్వహించాలని తొలుత నిర్ణయించామని తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఎగ్జిబిషన్‌ను మరో వారం రోజుల పాటు పొడిగించనున్నట్లు మంత్రి తెలిపారు. చేనేత వస్త్రాల అమ్మకాల్లో దళారుల ప్రమేయం లేకుండా, నేతన్నలకు మేలు కలగజేయాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలు మరింత పెరిగేలా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత వస్త్ర ప్రదర్శనలు(ఎగ్జిబిషన్‌లు) నిర్వహించనున్నట్లు తెలిపారు. నేతన్నలకు శిక్షణ ఇచ్చి ఈ కామర్స్ లో చేనేత వస్త్రాలు విక్రయించే లా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నేతన్నలకు 365 రోజులు పని కల్పించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**మరో వారం పాటు ఎగ్జిబిషన్ పొడిగింపు**

ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే ఆనందంగా ఉందని మంత్రి సవిత ఆనందం వ్యక్తం చేశారు. రోజుకు రూ.20 లక్ష లో మేర అమ్మకాలు జరుగుతుండడాన్ని దృష్టిలో పెట్టు కొని మరో వారం రోజుల పాటు ఎగ్జిబిషన్ పొడిగి స్తున్నట్లు మంత్రి సవిత ప్రకటించారు.

**చీరలు కొనుగోలు చేసిన మంత్రి**

వస్త్ర ప్రదర్శనను పరిశీలించడానికి మంత్రి సవిత

మిగతా 2లో

# వ్యవసాయం మెలకువలతో అధిక దిగుబడులు

### కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు



**వత్సవాయి ఆగస్టు 12 మేజర్ న్యూస్ :** మండలంలోని అల్లూరుపాడు వేమవరం గ్రామాలలో పత్తి, పసుపు,మిరప వరి నాట్లు వేస్తున్న పంట పొలాలను డాక్టర్ కే ఎల్ కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు సోమవారం పర్యవేక్షించారు. పసుపు పంటలో పోషకాల యాజమాన్యం, తెగుళ్ళ నివారణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగింది.ఆర్మూరు మిరపరకం నాట్లు వేసే విధానాన్ని పర్యవేక్షించి రైతులు కృషి విజ్ఞాన కేంద్రాన్ని సంప్రదించి సలహాలను ఎప్పటికప్పుడు తీసుకోవలసినదిగా వారు కోరారు. పత్తి పంటలో ఎండు తెగులును గుర్తించారు.ప్రత్తి ఎండు తెగుల నివారణ కొరకు ట్రైకోడెర్మా విరిడే రెండు కేజీలను 100 కిలోల పశువుల ఎరువుతో కలిపి భూమిపై చల్లాలని సూచించారు. లేనియెడల కార్బెండజిమ్ మాంకోజెబ్ మిశ్రమ శిలీంద్ర సంహారిణి నీ రెండు గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి ఎండిన మొక్కల ప్రదేశంలో, చుట్టుపక్కల నేల తడిచే విధంగా పిచికారి చేయటం వలన తెగులు వ్యాప్తిని నివారించవచ్చు అని సూచించారు. అధిక తేమ వలన ఎర్రబడిన పొలాలకు తగిన సూచనలు తెలియజేశారు. ఈ సందర్శనలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎస్. కృష్ణంరాజు డాక్టర్. కె. లక్ష్మీ కళ, డాక్టర్. ఎన్. రాజశేఖర్, సస్య రక్షణ విభాగం శాస్త్రవేత్త లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తాతయ్యకి అమరావతి అభివృద్ధికై భూరి విరాళం



**పెనుగంచిప్రోలు ఆగస్టు 12 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గ్రామానికి చెందిన వ్యక్తి అమరావతి అభివృద్ధినీ ఆకాంక్షిస్తూ లక్ష రూపాయలు విరాళం అందించడం జరిగింది. అమరావతి కాపిటల్ సిటీ అభివృద్ధి కాంక్షిస్తూ మాజీ జడ్పీటీసీ, పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ కాకాని శ్రీనివాసరావు కుమారుడు కాకాని భరత్ కుమార్ తన వంతు బాధ్య తగా 1,00,116/-(ఒక లక్షా నూట పదహారు రూపాయలు) జగ్గయ్యపేట శాసన సభ సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు కాకాని శ్రీనివాస రావు, లగడపాటి ప్రవీణ్, నలమోలు వెంకట శివరామ ప్రసాద్, కొల్లా రఘురామయ్య, కొల్లా వెంకటేశ్వర రావు, నలజాల సత్యనారాయణ, వనమా కృష్ణార్జున రావు, గింజుపల్లి రమణ, నల్లూరి అప్పా రావు,మిరియాల వేణు తదితరులు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

## తగు చర్యలు చేపట్టాలి



**జగ్గయ్యపేట ఆగస్టు 12 మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధులైన టైఫాయిడ్, మలేరియా, డెంగు వంటి జ్వరాలు ప్రబలకుండా గ్రామంలో దోమల నివారణకై మలాథిన్ స్ప్రే చేయాలని సిపిఎం పార్టీ నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ మియా కోరారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సోమవారం సచివాలయ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబులుతున్నాయని, ప్రతి ఒక్కరి ఇంట్లో జ్వరాలతో బాధపడుతూ హాస్పిటల్ లో వేలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని ఇటీవల కాలంలో గ్రామంలో డయేరియాతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని కాబట్టి డయేరియా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో ట్యాంకులను క్లోరినైజేషన్ చేయటంతో పాటు డ్రైనేజీ కాలువలను తీయాలని బ్లీచింగ్ చెల్లించాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.

## చివరి భూములు వరకు సాగునీరు అందించాలి



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు మండలంలో చివరి భూములు వరకు సాగునీరు తక్షణమే అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహా రావు డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం కోడూరులో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రామకృష్ణాపురం, ఇరాలి, హంసలదీవి, ఉల్లిపాలెం, పాలకాయతిప్ప, సాలెంపాలెం, మందపాకల, పోటుమీద గ్రామాలలోని చివరి భూముల వరకు సాగునీరు అందించాలని నరసింహారావు అన్నారు. ఒక పక్క వరదలు బాగా పెరిగి ప్రాజెక్టులలో నీరు సముద్రంలోకి వదులుతున్నారు. కానీ రైతులు పంటలు పండించుకోవడానికి మాత్రం సాగునీరు అందించడం లేదు. వీటికి తోడు కోడూరు మండలంలో అవుట్ ఫాల్స్ స్లూయిస్ వ్యవస్థ సరిలేక సక్రమంగా పండించుకుంటున్న వరి పంట ముంపునకు గురై గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి రెండు, మూడు వేల ఎకరాలకు చెందిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వై.మధు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కరిముల్లా, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఆవుల బసవయ్య, కోడూరు మండలం కార్యదర్శి పోలాబత్తిన మోహనరావు, కోప్పనాతి తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రైతు సేవా కేంద్రం వద్ద వివరాలు తెలియచేయాలి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** 2024-25 ఖరీఫ్ సీజన్ పంట నమోదు జరుగుతోందనీ, రైతులు తమ పొలం ఉన్న గ్రామ రైతు సేవా కేంద్రం వద్ద వివరాలు తెలియచేయాలని చల్లపల్లి మండల వ్యవసాయశాఖ అధికారిణి జి.సాయిసింధు తెలిపారు. సోమవారం ఏవో పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. గ్రామ రైతు సేవాకేంద్రం వద్ద రైతు పొలం వివరాలు, పంట రకం, విస్తీర్ణంలను ఈ- పంట యాప్ ద్వారా నమోదు చేస్తారనీ, వరి, చెరకు, అరటి, పసుపు ఏ పంట వేసినా ఈ యాప్ ద్వారా నమోదు చేస్తారన్నారు. కౌలు రైతులు సీసీఆర్సీ కార్డులు గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా తీసుకుంటే పంటనమోదు వారి పేరుపై జరుగుతుందని తెలిపారు. సెప్టెంబరు 15వ తేదీ ఈ పంట నమోదుకు ఆఖరు తేదీ అని రైతులకు తెలిపారు.

## 'యే సైన్స్ హై' పేరుతో చికెన్ పాక్స్, షింగిల్స్‌పై జీఎస్‌కే అవగాహన కార్యక్రమం




**విజయవాడ, మేజర్ న్యూస్ :** చికెన్ పాక్స్, షింగిల్స్ (సర్పి) పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు గ్లాస్ కో స్మిత్లైన్ ఫార్మాస్యూ టికల్స్ లిమిటెడ్ జీ ఎస్కే నూతన ప్రచార కార్యక్రమాన్ని చేప ట్టింది. ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రము ఖ నటులు అమితాబ్ బచ్చన్, మనోజ్ పహ్వా ప్రజల్లోకి తీసుకెళ్ల నున్నారు. పాటుగా చికెన్‌పాక్స్, షింగిల్స్ (సర్పి ) మధ్య శాస్త్రీయ సంబంధాన్ని వివరిస్తున్నారు. ఈ ప్రచార చలనచిత్రాలు సర్పి గురించి మాట్లాడటానికి ఇద్దరు స్నేహితుల మధ్య రోజువారీ సంభాషణలను ఉపయోగించుకుంటాయి. మధుమేహం ఉన్నవారిలో షింగిల్స్ పెరిగేందుకు ఉన్న అవకాశాలను సైతం చర్చిస్తాయనీ జీఎస్కే ప్రతినిధి పేషెంట్ ఎంపవర్ మెంట్ హెడ్ విగ్యేతా అగర్వాల్ వెల్లడించారు. 50 ఏళ్ళ పైబడిన పెద్దలను షింగిల్స్, దాని నివారణ గురించి తమ వైద్యులతో మాట్లాడమని ప్రోత్సహిస్తు న్నాను... "అని అన్నారు. ఒక వ్యక్తికి చికెన్‌పాక్స్ ఉంటే వారి శరీరంలో నిద్రాణమైన వైరస్ తిరిగి క్రియాశీలం కావడం వల్ల షింగిల్స్ వస్తుందనీ, మధుమేహం కలిగి, చికెన్‌పాక్స్ చరిత్ర కలిగిన వ్యక్తులకు షింగిల్స్ అభివృద్ధి చెందే ప్రమాదం 40 శాతం ఎక్కువ అన్నారు. రక్తంలో అధిక చక్కెర స్థాయి లు రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తాయనీ, రోగ నిరోధక శక్తి తగ్గినప్పుడు చికెన్‌పాక్స్ వైరస్ క్రియాశీలకంగా మారటం తో పాటుగా షింగిల్స్ ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతుందనీ చెప్పారు.

## సోనీ ఇండియా నుంచి బ్రావియా 8 ఓఎల్ఈడి టెలివిజన్ సిరీస్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** బ్రావియా 8 సిరీస్‌ని విడుదల చేస్తు న్నట్టు సోనీ ఇండియా వెల్లడించింది. ఇది తమ అపూర్వ ఆదరణ పొం దిన హోమ్ ఎంటర్ టైన్‌మెంట్ సిస్టమ్‌లకు విప్లవాత్మక జోడింపు. ఈ కొత్త సిరీస్ అత్యాధునిక ఓఎల్ఈడి సాంకేతికతను అధునాతన ఏఐ ప్రాసెసర్ ఎక్స్ఆర్ తో మిళితం చేసి, సాటిలేని చిత్ర నాణ్యత, జీవితపు తరహా ఆడియో అనుభవాలను అందిస్తుంది. ఆధునిక వీక్షకుల అభిరుచు లకు అనుగుణంగా రూపొందించబడిన, బ్రావియా 8 సిరీస్ పర్ఫెక్ట్ బ్లాక్స్, ఖచ్చితమైన షాడో డిటైల్స్, డైనమిక్ కాంట్రాస్ట్‌ను అందిస్తుంది. అకౌస్టిక్ సర్ఫేస్ ఆడియో ప్లస్, డాల్బీ విజన్ అట్మాస్, ప్రముఖ స్ట్రీమింగ్ సేవల సహకారంతో అభివృద్ధి చేయబడిన వివిధ స్టూడియో కాలిబ్రేటెడ్ మోడ్‌లతో ధ్వనిని మెరుగుపరుస్తుంది.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వారి ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యం లో సోమవారం 1వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 20 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత రైల్వే కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి ఆర్.వి.శర్మ 20 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

## కుల ధృవీకరణ పత్రంపై విచారణకు ఆదేశం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానా కుల ధృవీకరణ పత్రంపై విచారణకు పాఠశాల విద్యాశాఖ కమీషనర్ను ఆదేశించిన రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి. కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి తాహెరాసుల్తానా కుల ధృవీకరణ పత్రంపై అనేక ఫిర్యాదులు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల నుండి ఉన్నందున, ఆ ఫిర్యాదులపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి పాఠశాల విద్యాశాఖ కమీషనర్ను ఆదేశించారు. కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి తాహెరాసుల్తానా కుల ధృవీకరణ పత్రంపై ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ ది.25-05-2024న రాష్ట్ర లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. తాహెరాసుల్తానా కుల ధృవీకరణ పత్రంపై గత 5 సం.ల క్రితమే ఖమ్మం జిల్లా కలెక్టర్ను విచారణ జరపమని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. కానీ ఇప్పటివరకు విచారణ పూర్తికాలేదు. తాహెరా సుల్తానా కుల ధృవీకరణ పత్రంపై రాష్ట్ర లోకాయుక్త ఆదేశాల మేరకు విచారణ పూర్తిచేయాలని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ వి.విజయరామ రాజు, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి కోన శశిధర్లకు విజ్ఞప్తి చేయటం జరిగింది.

# ఎయిడ్స్ వ్యాధి కట్టడి 'మీకు తెలుసా?'







## పూర్తి అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ

## ఎయిడ్స్ నుండి రక్షణకు క్రమశిక్షణా జీవితమే మార్గం..

## జిల్లా కలెక్టర్ డా. జి. సృజన

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎయిడ్స్ వ్యాధి పట్ల పూర్తి అవగాహన కల్పించి వ్యాధిని నివారించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని క్రమశిక్షణా జీవితమే ఎయిడ్స్ వ్యాధి రక్షణకు ఏకైక మార్గమని, వ్యాధి బారిన పడిన వారి పట్ల వివక్షత చూపకుండా మనోధ్కెర్యాన్ని నింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన అన్నారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మొగల్రాజపురం సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన హెచ్ఐవి అండ్ ఎస్టిఐ (సెక్స్‌వల్లీ ట్రాన్స్‌మీటెడ్ ఇన్‌ఫెక్షన్స్) అవగాహనలో భాగంగా "మీకు తెలుసా" ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్‌ను జిల్లా కలెక్టర్ జి.సృజన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దశల వారిగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాల ద్వారా ఎయిడ్స్ మహ్మామారి భూతం అనే భయం పోగొట్టి ప్రజల్లో ధైర్యం కల్పించడం ద్వారా వ్యాధిగ్రస్తుల కేసుల సంఖ్యను దాదాపు 86 శాతం తగ్గించడం జరిగిందన్నారు. ప్రజలలో మరింత అవగాహన కల్పించడం ద్వారానే ఎయిడ్స్ వ్యాధిని పూర్తి స్థాయిలో అరికట్టగలుగుతామన్నారు. గతంలో "పులిరాజుకు ఎయిడ్స్ వస్తుందా?" అనే ఒక్క నినాదం ప్రజలను ఎంతో ఆలోచింప చేయగలిగిందన్నారు. నేటి "మీకు తెలుసా" కాంపెయిన్ ద్వారా ఎయిడ్స్ వ్యాధి ఏవిధంగా వ్యాపిస్తుంది, నివారణ మార్గాలు, వ్యాధి పరీక్షలు నిర్వహించుకోవడం, వైద్య సేవలు పొందడం, కండోమ్ వాడకం, వ్యాధి నివారణ పై చర్చాగోష్టులు నిర్వహించడం, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా ఉండడం, టోల్ ఫ్రీ నెంబర్ 1097 ద్వారా సహకారం పొందడం, వైరల్‌లోడ్ తగ్గించడం వంటి అంశాలను మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక ప్రచార పద్ధతుల ద్వారా ప్రజలకు చేరువ చేసేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో ముఖ్యంగా ప్రజలు క్రమశిక్షణ జీవితాన్ని పాటించాల్సిన అవసరం ఉందన్నారు. చెడు వ్యసనాలు, విచ్చలవిడి శృంగారానికి పాల్పడడం వంటి వాటికి దూరంగా ఉండడం ఉత్తమమైన మార్గం అని జిల్లా కలెక్టర్ జి. సృజన అన్నారు.

స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సోసైటీ జాయింట్ డైరెక్టర్ డా. కామేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పూర్తి స్థాయిలో నివారించేందుకు "మీకు తెలుసా" ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వారం ఒక "థీమ్"ను తీసుకుని ఎనిమిది వారాల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహించేందుకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. 2023-24 సంవత్సరంలో ఎయిడ్స్ వ్యాధి మరణాల రేటును 76.04 శాతానికి తగ్గించగలిగామని, అవగాహన సదస్సుల ద్వారా 90 శాతం మరణాలను అరికట్టడంతో పాటు నూరు శాతం ఎయిడ్స్ నివారించాలన్నదే లక్ష్యమన్నారు. వ్యాధి బారిన పడిన వ్యాధిగ్రస్తులకు సంపూర్ణ పౌష్టికాహారాన్ని, మందులను అందించడంతో పాటు మానసిక ధ్కెర్యాన్ని కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. సృజన ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్‌ను సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధి అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా భాధ్యత కలిగిన పౌరునిగా పరిపూర్ణ చ్కెతన్యంతో మానవతా వాధిగా ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తానని... మనసా వాచా కర్మణతో అన్ని విషయాలలో ముందుంటానని.. నాతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటివారు మీకు తెలుసా కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యేందుకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కెఎల్ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అహుతులను ఆలరించాయి. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సోసైటీ జాయింట్ డైరెక్టర్లు డా. కామేశ్వర ప్రసాద్, డా. మంజుల, డా. భాగ్యలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ డా. సరస్వతి దేవి, కో-ఆర్డినేటర్ డా. రాజేంద్రప్రసాద్, డియంఅండ్ హెచ్‌వో యం. సుహసిని, ఎయిడ్స్ కంట్రోల్ జిల్లా అధికారిణి డా. జి. ఉషారాణి, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ రామ్, యువజన సర్వీసుల శాఖ జిల్లా మేనేజర్ సుబ్బారావు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో-ఆర్డినేటర్ అరవ రమేష్ పాల్గొన్నారు.



## తగ్గుతున్న వరద ఉధృతి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గత ఆరు రోజులుగా సముద్రుడి వైపు పరుగులు పెడుతున్న కృష్ణమ్మ శాంతించింది. గత ఆరు రోజుల నుండి దివిసీమలోని నదీ పరివాహాక ప్రాంత లోతట్టు ప్రాంత ప్రజలను భయబ్రాంతులకు గురి చేసిన కృష్ణమ్మ శుక్రవారం కొంత మేర శాంతించింది. గత 4 రోజుల నుండి మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామానికి అవనిగడ్డతో సంబం ధాలు తెగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన పడవ ప్రయాణమే గ్రామస్తులకు శరణ్యం అయ్యింది. ప్రకాశం బ్యారేజి నుండి 2 లక్షల క్యూసెక్ల నీటిని ఉదయం విడుదల చేయడంతో మొత్తం మీద కృష్ణమ్మ సముద్రుడి వైపు పరుగులు పెట్టడం తగ్గింది.

## పల్లె నుండి ఉపరాష్ట్రపతి వరకు ఎదిగిన వ్యక్తి వెంకయ్య నాయుడు




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఉదయగిరి నుండి ఉపరాష్ట్రపతి వరకు పల్లె నుండి పద్మభూషన్ వరకు ఎదిగిన ఆత్మీయులు భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. విజయవాడలో సోమవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సంఘమం కార్యక్రమంలో మండలి బుద్ధప్రసాద్ పాల్గోని వెంకయ్య నాయుడుకు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. వెంకయ్య నాయుడు 50 వసంతాలుగా ప్రజాజీవనంలో అలుపెరుగని పయనం సాగిస్తూ, 75 వసంతాలను ( పంచ సప్తతి) పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు.

# నిరుపేద కుటుంబానికి వెంకట్రామ్ ఆర్థిక సాయం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నిరుపేద కుటుంబానికి అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తనయుడు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ ఆర్థిక సాయం అంద చేశారు. మండల పరిధిలోని పులిగడ్డలో లారీ డ్రైవర్‌గా పని చేస్తున్న అద్దంకి ఏసుబాబు ఇటివల అనారోగ్యంతో మృతి చెందగా, సోమవారం అతని కుమారుడు నాగ సాయి మునిని పరామర్శించి 4000 రూపాయలను ఆర్థిక సాయంగా అందచేశారు. పేదరికం కారణంగా సైకిల్ మేకానిక్ పనిచేసుకుంటున్న మునికి అండగా ఉంటామని రాజా భరోసా ఇచ్చారు. అనంతరం గురుకుల పాఠశాల రోడ్డులో అనారోగ్యంతో భాదపడుతున్న గ్రామ ప్రముఖులు మెండు వెంకటేశ్వరరావును రాజా పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పల్లెపాలెంలో ఇటివల సైకం లక్ష్మీ మృతి చెందగా వారి కుమారులు అయిన సైకం శేషుబాబు, గోపాల స్వాములను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలి రాంమోహన్‌రావు, జనసేన, టీడీపీ నాయకులు, మండలి దయాకర్, మండలి రామకోటి, నాగిడి రాంబాబు, మండలి సుధీర్, మండలి బలరామ్, గుంటూరు వెంకటేశ్వరరావు, అద్దంకి రాంబాబు, చెన్ను శివాజీ, భోగాది భాస్కరరావు, బొండాడ రామకృష్ణ, భోగాది రాఘవేంద్రలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# శిలాఫలకం కూల్చివేతకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ - కోడూరు ప్రధాన రహదారి శంకుస్థాపన శిలాఫలకం కూల్చివేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం ఈ సంఘటన పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలంటూ ఆర్& బి డిఈ వరలక్ష్మీకి అర్జీ అందచేసి పోలీస్ స్టేషన్‌లోని ఎస్ఐ శ్రీనివాస్‌కు రిపోర్ట్ కాపీని అందచేశారు. గత ప్రభుత్వంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అవనిగడ్డ -కోడూరు ఆర్ & బి ప్రధాన రహదారి నిర్మాణానికి అన్నీ అనుమతులతో నిధులు సమ కూర్చి సంబంధిత అధికారులతో కలిసి శంకుస్థాపన చేసి శిలాఫలకం వేయగా, నేడు ఆ శిలాఫలకం పడిపోయి ఉండటం ఒకింత ఆశ్చర్యానికి గురిచేసిందని, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు అన్నారు. వాహనాలకు ఏ విధమైన అడ్డులేకుండా రహదారికి దూరంగా పక్కన వేసిన శిలాఫలకం పడిపోవడం వలన ఇది ఉద్దేశ్యపూర్వకంగానే చేసినట్లు అనుమానాలు ఉన్నాయని, గతంలో ఎన్నో ప్రభుత్వాలు పరిపాలించినా, ఇటువంటి సంఘటనలు ఎప్పుడూ జరిగిన సందర్భాలు లేవని ప్రజాప్రతినిధుల పేరుతో ఉన్న శిలాఫలకాన్ని మరళా ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుని ప్రజాప్రతినిధులకు గౌరవ భంగం కలుగకుండా చూడవలసినదిగా సంబంధిత అధికారులకు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి చింతలపూడీ లక్ష్మీనారాయణ, సర్పంచ్ గౌరుముచ్చుఉమా, కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, ఎం.పి.టి.సిలు తోట గణేష్, బడే గంగాధర్, ఎస్.సి సెల్ నాయకులు వెన్నా ప్రసాద్, మునిపల్లి వెంకటేశ్వరరావు, వైసీపీ నాయకులు గార్లపాటి గోపిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సకాలంలో చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి పరిష్కారానికి సకాలంలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి ఇన్చార్జి డిఆర్‌ఓ శ్రీదేవి, ఆర్డిఓ ఎం వాణిలతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల సమస్యలను ఎంతో ఓపిగ్గా విని సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. వివిధ ప్రాంతాల ప్రజలు ఎన్నో ప్రయాసలకు ఓర్చుకొని జిల్లా కేంద్రానికి వస్తుంటారని వారి పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించి వారి సమస్యలను అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కూడా కొన్ని అర్జీలు వస్తున్నాయని వాటిని తేలికగా తీసుకొని ముగించరాదని, క్షుణ్ణంగా పరిశీలించి బాధ్యతగా సమాధానం వీలైనంతవరకు తెలుగులో తెలపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా ముందస్తుగా ప్రచారం నిమిత్తం గోడ పత్రాలను, కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే హెచ్ఐవి స్థితిగతులను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసే గోడపత్రాలను కూడా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు, కిశోర బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహారం లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని, శారీరకంగా మానసికంగా ఎదుగుదల లోపాలు కలిగి ఉంటారని చెప్పారు. ఈ పరిస్థితి నుండి బయట పడాలంటే అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలలలో ఉచితంగా ఇవ్వబడే 400 మిల్లీగ్రాముల ఆల్బెండజోల్ మాత్రలను వినియోగించి నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఆనంద్ కుమార్, డ్వామా పీడీ సూర్య నారాయణ, డిఎస్ఓ పార్వతి, డిపిఓ నాగేశ్వరరావు నాయక్, డిఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి జే.జ్యోతి, సిపిఓ గణేష తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## పంట పొలాల ప్రక్కన చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని వినతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎడ్లంకలో ఉన్న బందలాయి చెరువు ఎస్సీ కాలనీకి చెందిన విజయ భాస్కర సొసైటీ పొలాల ప్రక్కన చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ జి మురళీధర్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ సొసైటీ సభ్యులు బదుగు జ్ఞానానందం మాట్లాడుతూ పంటపొలాల ప్రక్కనే స్థానికులు చెత్త, వ్యర్థ పదార్థాలు వేయడం వల్ల పందులు, కుక్కలు, పందికొక్కులు, ఎలుకలు వచ్చి వాటిని పంటపొలాల్లో లాక్కెళ్ళడం, పంటను నాశనం చేయడం వల్ల నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. చెత్త, వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు బి.శివకృష్ణ పాల్గొన్నారు.

## సర్పంచి లంకమ్మప్రసాద్‌ను పరామర్శించిన రాయపూడి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అశ్వరాపాలెం గ్రామ సర్పంచ్, విద్యానికేతన్ విద్యాసంస్థల అధినేత లంకమ్మ ప్రసాద్‌ని సోమవారం జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణు గోపాలరావు పరామర్శించారు. ఇటీవల శస్త్ర చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన సర్పంచ్‌ని ఆయన నివాసానికి వెళ్ళి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు దాశినేని నాగరాజు, జనసేన నాయకులు మత్తి సుబ్రహ్మణ్యం, కటికల శివ నాగరాజు, అవనిగడ్డ జనసేన పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శి అన్నపరెడ్డి ఏసుబాబు, టౌన్ ఉపాధ్యక్షులు చందుబాబు తదితరులు పాల్గొన్నారు.




## జీతాలు అందక ఉపాధ్యాయుల తీవ్ర వెతలు

**గన్నవరం, ఆగస్టు 12, మేజర్ న్యూస్ :** మండల విద్యాశాఖాధికారి నిర్లక్ష్యంతో గన్నవరం మండల ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో జాప్యం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు వెయ్యాలని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది ప్రభుత్వం, కానీ ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బ తియ్యాలని గన్నవరం మండలం విద్యాశాఖ అధికారి చేసిన తప్పు వలన ప్రభుత్వ ఆశయం నెరవేరలేదు. గన్నవరం మండలం లో ఒక ఉపాధ్యాయురాలు ఈ ఏడాది మే నెలలో పదవీవిరమణ చేసారు. కానీ విద్యాశాఖాధికారి ఆ ఉపాధ్యాయురాలికి సైతం జీతం బిల్లు పెట్టడంతో ట్రెజరీ అధికారి బిల్లును తిప్పి పంపారు. దానితో ఒకటవ తారీఖున జీతం అందుకోవలసిన ఉపాధ్యాయులకు నేటివరకు జీతాలు అందలేదు. ఆ కారణంగా ఉపాధ్యాయులు ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. తాము బ్యాంకులకు చెల్లించవలసిన ఇ.ఎం.ఐలు అకారణంగా బౌన్స్ అయ్యాయని వాపోతున్నారు. కావాలని ఇంత నిర్లక్ష్యం వహించిన అధికారిపై ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేసి చూడాలి.

## వ్యక్తి ప్రాణం కాపాడిన ఎస్ఐ సూర్య భగవాన్



**జగ్గయ్యపేట ఆగస్టు 12 మేజర్ న్యూస్ :** పట్టణం పరిధిలో ఆటో నగర్ ప్రాంతంలో ఎవరో చనిపోయి ఉన్నారని పోలీస్ వారికి రాబడిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి పరిశీలించగా వ్యక్తి బట్టలు లేకుండా పడి కొన ఊపిరితో పక్షవాతం కలిగి ఉండటం గమనించి గోడ దూకి లోపలికి వెళ్లి సపర్య సేవలు అందించి, మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌ను పిలిపించి పోలీసు వారు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి ఆ వ్యక్తి ని తరలించారు. ప్రస్తుతం బాధితుడు ఆరోగ్య పరిస్థితి క్షేమంగానే ఉందని ఎస్ఐ సూర్య భగవాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పద్మారావు వారి సిబ్బంది సేవలను ప్రశంసిస్తూ నిజంగానే వారు భగవంతుడు రూపంలో వచ్చారని అని గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## 17వ తేది అరుణాచలంకు ప్రత్యేక సర్వీసు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రతి పౌర్ణమికి అరుణాచల గిరి ప్రదక్షిణ నిమిత్తం ప్రత్యేక ఆర్.టి.సి సర్వీసును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కె.హనుమంతరావు చెప్పారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రావణ పౌర్ణమికి అరుణాచల గిరి ప్రదక్షణ నిమిత్తం అవనిగడ్డ, రేపల్లె, చల్లపల్లి పరిసర ప్రాంత ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 17 వ తేది శనివారం సాయంత్రం 5 గంటలకు అవనిగడ్డలో బస్సు బయలు దేరి అవనిగడ్డ, రేపల్లె, బాపట్ల మీదుగా చీరాల, కాణిపాకం, అర్ధవీడు, సిరిపురం, అరుణాచలం వెళ్ళి 18 వ తేది పౌర్ణమి రోజున దైవ దర్శనం, అరుణాచల గిరి ప్రదక్షణ చేసుకున్న అనంతరం కంచి, విష్ణుకంచి, కామాక్షమ్మ గుడి, బంగారు బల్లి, తిరుతుని, కాళహస్తి దర్శించుకుని 20 వ తేది అవనిగడ్డ రావడం జరుగుతుందని హనుమంతురావు చెప్పారు. ఈ ప్రత్యేక బస్సుకు రిజర్వేషన్ సౌకర్యం ఉందని, ఆశక్తి గల వారు వెంటనే రిజర్వేషన్లు చేయించుకోవాలని బస్సు టిక్కెట్లను ఆన్‌లైన్‌లో కానీ, రిజర్వేషన్ కౌంటర్ వద్ద కానీ పొందవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 7036335079 కానీ, 9959225466 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## గత ప్రభుత్వం ఎగ్గొటిన దాన్యం బకాయిలను చెల్లించిన కూటమి ప్రభుత్వం

### కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గోదావరి జిల్లాల్లో సివిల్ సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతులమీదుగా గత ప్రభుత్వం ఎగ్గొటిన దాన్యం బకయాలను ఏలూరు, అమలాపురంల్లో రైతులకు చెక్కుల ద్వారా పంపిణి చేయడం జరిగిందని గత నెలక్రితం 1000 కోట్లు బకాయిలు చెల్లించి నేడు మిగిలిన 674 కోట్ల బకాయిలను పూర్తిగా చెల్లించిన కూటమి ప్రభుత్వానికి కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనా రాయణ ధన్యవా దాలు తెలియచేశారు. ఈరోజు సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో వ్యవసాయం రంగాన్ని సర్వ నాశనం చేసాదని రైతులకు ఇన్పుట్ సబ్సిడీ పథకాలను ఇవ్వకుండా రైతులను మోసం చేశాదని, పోలవరం నిర్మిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి నేడు పూర్తి చేయకుండా రైతులకు అన్యాయం చేసాదని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులనుండి కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను కూడా సకాలంలో చెల్లించక వారిని ఆర్థికేల చుట్టూ తిరిగేలా చేశాదని కానీ నేడు కూడా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ 1674 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించినందుకు రాష్ట్రంలో ప్రతి రైతు ఆనందంగా ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అదే విధంగా కూటమి ప్రభుత్వ సమయంలోనే పోలవరం నిర్మించి రైతులకు కానుకగా ఇస్తారని అన్నారు.

## ఎస్పీఎఫ్ సిబ్బంది నూతన క్యాప్, బెల్ట్, లోగోలు ఆవిష్కరణ



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వారు ప్రతిపాదించిన మేరకు వివిధ శాఖలలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది యొక్క యూనిఫామ్ ప్యాటర్న్‌లో మార్పులు చేస్తూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం డైరెక్టర్ జనరల్ డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ ఎస్పీఎఫ్ సిబ్బంది యొక్క యూనిఫామ్ ప్యాటర్న్‌లో మార్పులు చేయమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా అట్టి ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించి ఎస్పీఎఫ్ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ యొక్క క్యాప్, బెల్ట్, ఎస్పీఎఫ్ సిబ్బంది యొక్క లోగో లో మార్పులు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన మేరకు ఆ సంస్థ అధిపతి డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ, బి.వి. రామి రెడ్డి, ఐ.జి., ఏ.పి.ఎస్పీఎఫ్ వారు నూతనంగా రూపు దిద్దుకున్న క్యాప్, బెల్ట్, లోగో లను ఆవిష్కరించి సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.శంకర రావు, కమాండెంట్, ఏ.పి.ఎస్పీఎఫ్ విజయవాడ జోన్, పి.వి.ఎస్.ఎన్.మల్లికార్జున రావు, అసిస్టెంట్ కమాండెంట్, విజయవాడ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకం నుండి నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే తాతయ్య







**వత్సవాయి, మేజర్ న్యూస్ :** మండలంలో పోలంపల్లి గ్రామంలో ఉన్న లిఫ్ట్ స్కీమ్ పోలంపల్లి, పెంట్యాలవారి గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) రైతులకు సాగునీరు అందించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ఈ ఎత్తిపో తల పథకం ద్వారా ఆంధ్ర, తెలంగాణ రైతులకు సుమారు మూడువేల ఎకరాలకి సాగు నీరు అందుతుందని ఇది రైతాంగానికి ఆనందం దాయకం అని రైతులు సంతోషం వ్యక్తం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం చైర్మన్ పెంటేల వెంకటేశ్వరరావు, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు, సిపిఎం జిల్లా నాయకులు చిరుమామిళ్ళ హనుమంతురావు, అధికారులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, రైతులు పాల్గొన్నారు.

### ఎన్ఎస్‌పీ కాలువ నుండి సాగునీరు విడుదల

**జగ్గయ్యపేట :** మండలంలో గౌరవరం వద్ద శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఎన్ ఎస్ పి కాలువ లాకుల వద్ద గంగమ్మకు జలహారతి పట్టి గంగమ్మకు పసుపు,కుంకుమతో పాటు చీర,సారెలను సమర్పించి గేట్లు ఎత్తడం జరిగింది. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఖరీఫ్ సాగుకు నీరు అందక రైతులు పడుతున్న ఇబ్బందులు నేడు తొలగిపోయాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిష్కారానికి కృషి చేస్తా



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ తో కలిసి జనసేన పార్టీ మంగళగిరి రాష్ట్ర పార్టీ కార్యాలయం వద్ద ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ వారితోపాటు మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వంపుగడల చౌదరి, యూత్ అధ్యక్షులు కునపూరెడ్డి ప్రసాద్ 14 డివిజన్ ఇన్చార్జ్ మంత్రి పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రతిజ్ఞ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** డ్రగ్స్ ఫ్రీ ఇండియా లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాలతో సోమవారం చల్లపల్లి మండల పరిధిలోని గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్ధాలను విద్యార్థులకు వివరించారు. చల్లపల్లి జడ్పీ హైస్కూల్లో జరి గిన కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయరాధిక, ఈవోఆర్డీ బూరేపల్లి అశోక్ కుమార్, ఎస్ఐ సిహెచ్. చిన్నబ్బాయి, పంచాయతీ కార్యదర్శి పివి. మాధ వేంద్రరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థుల చేత కార్యదర్శి ప్రతిజ్ఞ చేయించారు.

## అసంబద్ధ ఉపాధ్యాయ సర్దుబాట్లను వెంటనే ఆపేయాలి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అసంబద్ధంగా జరుగుతున్న ఉపాధ్యాయ సర్దుబాటు ను పూర్తిగా వ్యతిరేకిస్తోందని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాస్ రావులు ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం చేస్తున్న ఉపాధ్యాయ సర్దుబాట్ల కు శాస్త్రీయత లేదని తెలిపారు. అధికారులు కేవలం కొన్ని సంఘాల ను మాత్రమే పిలిచి వాళ్ళ యొక్క అభిప్రాయాలు తెలుసుకోవటం జరిగింది. అధికారుల అలసత్వమా లేక సంఘాల యొక్క ప్రాతినిధ్య లోపమో తెలియదు కానీ ఈరోజు ఆంధ్రప్రదేశ్లో వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో ఉపాధ్యాయ విద్యా వ్యవస్థను గందరగోళానికి దారితీసిందన్నారు. ఇది పూర్తి అసంబద్ధం అని దాదాపు 15 వేలమంది ఉపాధ్యాయులను మిగులు గా తేల్చడం అంటే విద్యా వ్యవస్థలో ఉన్న డొల్లతనాన్ని బయటకు తీస్తుందని, ఇప్పటికే దాదాపు 25 వేల పోస్టులకు పైన గత ప్రభుత్వం రద్దు చేసిందనీ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల తర్వాత తదుపరి కూడా 15 వేల పోస్టులు మిగులుగా ఉన్నాయని నిర్ధారించడం ద్వారా గత ప్రభుత్వం ఆచరించిన విధానాన్ని ఈ ప్రభుత్వం కూడా ఆచరిస్తుందనే అపోహకు అవకాశం కల్పి స్తున్నారని ఉపాధ్యాయులు, విద్యా వేత్తలు భావిస్తున్నారు అనే విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గమనించాలని కోరారు. ఈ ప్రభుత్వం కూడా ఇలాగే నియంత్రత్వ పోకుండా కొనసాగిస్తే ప్రభుత్వ విద్యా వ్యవస్థ తీవ్ర నష్టాన్ని గురి అయ్యే అవకాశం ఉందన్నారు. తదుపరి ఉపాధ్యాయ వర్గం అంతా పోరాటానికి సిద్ధం అవ్వాల్సిన అవసరం ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .వెంటనే పని సర్దుబాటు ప్రక్రియను ఆపేయాలని కోరారు, అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశాన్ని విద్యాశాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు. ఆ సమావేశం అనంతరం ఒక మెరుగైన నిర్ణయాన్ని తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# విదేశీ విద్య సాయం అందించండి

**ఆటో కార్మికుల కోసం ఎంఎస్ఎమ్ఈ ఆటో పార్క్ ఏర్పాటుచేయాలి**

**24వ రోజు మంత్రి నారా లోకేష్ “ప్రజాదర్బార్” కు తరలివచ్చిన ప్రజలు**

**పలు సమస్యలపై తక్షణ పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** కష్టాల్లో ఉన్నామంటే చాలు.. క్షణం ఆలోచించకుండా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్. ఉండవల్లిలోని నివాసంలో 24వ రోజు “ప్రజా దర్బార్”కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తుల తక్షణ పరిష్కారానికి సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. దీంతో తమ కష్టాలు విన్నవించుకునేందుకు “ప్రజాదర్బార్” కు వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ఆటో కార్మికుల కోసం ఎమ్ఎస్ఎమ్ఈ ఆటో పార్క్ ఏర్పాటుచేయాలి

ఆటో కార్మికుల సంక్షేమం కోసం మంగళగిరిలో ఎమ్ఎస్ఎమ్ఈ ఆటో పార్క్ ఏర్పాటుచేయాలని మోటార్ టెక్నీషియన్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. మంచానికే పరిమితమైన తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన పిల్లి శివమ్మ విజ్ఞప్తి చేశారు. భర్త లేని తాను ముగ్గురు పిల్లలతో 26 ఏళ్లుగా అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని, ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరుకు చెందిన చింతలచెర్వు మరియమ్మ కోరారు. విద్యుత్ బిల్లు అధికంగా వచ్చిందనే నెపంతో గత ప్రభుత్వం తొలగించిన దివ్యాంగ పెన్షన్ పునరుద్ధరించాలని తాడేపల్లికి చెందిన ఎన్.కేశవరావు విజ్ఞప్తి చేశారు. హత్యకు గురైన తన సోదరుడి డెత్ సర్టిఫికెట్ మంజూరుకు ఆదేశాలు ఇవ్వాలని తాడేపల్లికి చెందిన జి.ప్రసాదరావు కోరారు. ఎంసీయే చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడికి చెందిన జే.మానస విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

### విదేశీ విద్య సాయం అందించండి

– గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖ జిల్లాలో జరిగిన భూఅక్రమాలపై విచారణ చేసి సామాన్యులమైన తమకు న్యాయం చేయాలని విశాఖ జిల్లా ఆనందపురం మండలం గొట్టిపల్లికి చెందిన కే.అప్పారావు, కే.శ్రీను, కే.అప్పలరాజు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. వంశపారంపర్యంగా తమకు సంక్రమించిన భూములను గత ప్రభుత్వ అండతో వైసీపీ నేతలు కబ్జా చేశారని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ జరిపించి కబ్జాదారులను తరిమికొట్టాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

– విదేశీ విద్య పథకం కింద కెనడాలో చదువుతున్న తమ కుమారుడికి ఆర్థికసాయం మంజూరు చేయాలని ఏలూరు జిల్లా బాపిరాజుగూడెంకు చెందిన బి.శ్రీనివాసరావు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

– అన్ని అర్హతలు ఉన్న తనకు గత ప్రభుత్వం హెూంగార్డు ఉద్యోగం కల్పిస్తామని ఆశ చూపి వంచించిందని, తగిన న్యాయం చేయాలని కాకినాడ జిల్లా సూరంపాలెంకు చెందిన నల్లల మణికంఠ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

– కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెంకు చెందిన నల్లల త్రిమూర్తులు అనే రైతు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఈ ఏడాది ఏప్రిల్ లో సేంద్రియ పద్ధతిలో సాగుచేసి, 150 బస్తాలకు పైగా ఉండే తన ధాన్యపు కుప్ప దగ్ధమై ఆపారనష్టం సంభవించిందని కన్నీటి పర్యంతమయ్యారు. నష్టపరిహారం కోసం గత ప్రభుత్వ హయాం లో అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు. తన విజ్ఞప్తిని పరిశీలించి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు.

– తిరుపతి జిల్లా గూడూరు మండలం రెడ్డిగుంటలో తాను కొనుగోలు చేసిన 1.61 ఎకరాలకు పాస్ బుక్, పట్టా ఇప్పించాలని మెండా రామచంద్రయ్య విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

– కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్యసేవలు అందించిన తమను 2021 సెప్టెంబర్ లో ఉద్యోగాల నుంచి తొలగించారని, తగిన న్యాయం చేయాలని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసిన సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

– లివర్, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తన భర్తకు మెరుగైన వైద్యం అందేలా సాయం చేయాలని విజయవాడ పోరంకి గ్రామానికి చెందిన షేక్ ఆయేషా మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

– గత ప్రభుత్వ అండతో ఇంటి స్థలాన్ని కబ్జా చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్న వైసీపీ నేత నాదెండ్ల చంద్రమౌళిపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన పెరుమాళ్ల మోహన్ రావు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. నాదెండ్ల చంద్రమౌళి, అతడి తండ్రి నాదెండ్ల సుబ్రహ్మణ్యం రాష్ట్రవ్యాప్తంగా వందలాది ఎకరాల అసైన్డ్, దేవాలయ భూములు కూడా కాజేశారని ఫిర్యాదు చేశారు. ఇరువురి భూఅక్రమాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

– గత ఐదేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమారుడికి పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని ఒంగోలుకు చెందిన బి.వెంకాయమ్మ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు.

# దేవుని ఆశీస్సులతోనే అన్ని పనులు సుసాధ్యం







**విజయవాడ మేజర్ న్యూస్ :** దేవుని ఆశీస్సులతోనే అన్ని పనులు సుసాధ్యాలు అవుతాయని ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి భవానిపురం లోని ఆకుల శ్రీనివాస్ నివాసంలో దేవదేవుడైన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవం సందర్భంగా ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ తమ నూతన గృహంలో శ్రీనివాస కళ్యాణ మహోత్సవం జరగడంతో తమ జన్మ ధన్యం అయిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని దైవచింతనకు కేటాయించాలని అన్నారు. దైవచింతన తరువాత మిగతా కార్యక్రమాలు ప్రారంభిస్తే ఆ పనులు అవుతాయని అన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉన్న కారణంగానే స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకోవటం జరిగిందన్నారు. ఎంత ధనం ఉన్నప్పటికీ స్వామివారి కృపాకటాక్షాలు లేకపోతే స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకునే అదృష్టం లభించదన్నారు. స్వామివారి కళ్యాణాన్ని తన కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించుకోవటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధి చెందాలని, స్వామివారిని ప్రార్థించినట్లు ఆకుల శ్రీనివాస్ కుమార్ తెలిపారు. వైఖానస సాంప్రదాయ పద్ధతిలో అర్చక స్వాములు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని సుమారు మూడు గంటల పాటు నిర్వహించారు. అర్చకస్వాములు శ్రీనివాస్ కుమార్ దంపతులు, వారి కుటుంబ సభ్యులను స్వామివారి ముందు కూర్చోబెట్టి తిరుమల తిరుపతి దేవస్థానములో నిర్వహించే విధంగా స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వీరి చేత అత్యంత సాంప్రదాయ ప్రకారం స్వామివారి కళ్యాణం కమనీయంగా చేయించారు. శ్రీనివాస కళ్యాణం ఉత్సవాన్ని తిలకించడానికి పలువురు ప్రముఖులు భక్తులు తరలి రావడం జరిగింది.

## దేశంలో టాప్ 5 రాష్ట్రాలతో పోటీపడేలా...

# కొత్త పారిశ్రామికాభివృద్ధి విధానం ఉండాలి

**పాలసీ రూపకల్పనలో నీతి ఆయోగ్ ఆలోచనలను పరిగణనలోకి తీసుకోవాలి**

**15శాతం ఓవర్ ఆల్ గ్రోత్ రేట్ సాధన లక్ష్యంగా నూతన పాలసీని తయారు చేయాలి**

**పరిశ్రమల స్థాపనలో ఎపి కి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను తిరిగి తీసుకురావాలి**

**100 రోజుల్లోగా పారిశ్రామికాభివృద్ధికి చెందిన ముఖ్య పాలసీలు తీసుకురావాలి**

**ఈనెల 16న పారిశ్రామిక వేత్తలతో సమావేశం**

**పారిశ్రామికాభివృద్ధి విధానం 2024-29పై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష**



**విజయవాడ మేజర్ న్యూస్ :** పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి దేశంలో టాప్-5 రాష్ట్రాలతో పోటీ పడే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పారిశ్రామికాభివృద్ధి విధానం ఉండాలని, ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. నూతన పారిశ్రామిక విధానం రూపకల్పనలో నీతి ఆయోగ్ ఆలోచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15 శాతానికి పైగా వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా నూతన పాలసీ ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. త్వరలో అమల్లోకి తేనున్న నూతన పారిశ్రామికాభివృద్ధి విధానం 2024-29పై రూపొందించిన ముసాయిదా విధానాన్ని పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్, అధికారులు సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పరిశ్రమలకు సంబంధించి గతంలో ఎపికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను తిరిగి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఆదేశించారు. 2014-19 కాలంలో ఎపిలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం కల్పించే వివిధ రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పన, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాల్లో దేశంలో మొదటి స్థానంలో ఉండేవారిమని మళ్ళీ అలాంటి పరిస్థితులు కల్పించి పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వంపై ఒక నమ్మకం కలిగే రీతిలో నూతన పారిశ్రామిక విధానం రూపకల్పన చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రస్తుతం 53శాతం రామెటీరియల్ కింద రాష్ట్రం నుండి వెళుతున్నాయని వాటికి ఏవిధంగా వాల్యూ ఎడిషన్ ఇవ్వాలో చూడాలని అన్నారు. పిపిపి, పి-4 విధానాలను నూతన విధానంలో పొందుపర్చాలని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటుకు అవసమరైన అనుమతులు వేగవంతంగా ఇవ్వగలిగితే పరిశ్రమలు త్వరగా ఏర్పాటు అవుతాయని సీయం అన్నారు. దేశంలో ఏరాష్ట్రానికి లేని రీతిలో 10 ఓడరేవులు,10 విమానాశ్రయాలు, మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు, లాజిస్టిక్ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని కావున పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి ఇవి ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయని సీయం చంద్రబాబు పేర్కొన్నారు. అంతేగాక దేశ పశ్చిమ తీరం కంటే తూర్పుతీర ప్రాంతం రోడ్డు, రైలు, విమానయాన మార్గాలతో మెరుగైన రీతిలో అనుసంధానించబడి ఉందని, నదుల అనుసంధానం కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయగోరే వారికి అన్ని విధాలా అనుకూలమైన అంశాలని పేర్కొన్నారు. వేగవంతంగా, కాస్ట్ ఎఫెక్టివ్ నెస్ ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

భారతదేశానికి కొత్తగా ఏ పరిశ్రమ వచ్చినా దానిని ఏపికి తీసుకువచ్చే విధంగా మనందరం పనిచేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. గతంలో కర్నాటకకు వెళ్ళిపోయిన హీరో మోటార్స్, తెలంగాణాకు వెళ్ళిపోయిన అపోలో టైర్స్ వంటి సంస్థలను ఎపికి తీసుకువచ్చామని సియం చంద్రబాబు గుర్తు చేశారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఆక్వా, ఆహారశుద్ధి వంటి రంగాల్లో పెద్దఎత్తున పరిశ్రమల స్థాపన జరిగేలా నూతన పారిశ్రామికాభివృద్ధి విధానం రూపకల్పన జరగాలని చెప్పారు. ఈనెల 16న పారిశ్రామక వేత్తలతో సమావేశం కానున్నామని, అదే విధంగా ఈనెల 23న మళ్లీ నూతన పారిశ్రామికాభివృద్ధి విధానంపై మరొకసారి సమావేశమై చర్చిద్దామని సీయం చంద్రబాబు అధికారులకు చెప్పారు.

అంతకు ముందు రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడుల శాఖ కార్యదర్శి డా.ఎన.యువరాజ్ ప్రతిపాదిత 2024-29 ఎపి పారిశ్రామికాభివృద్ధి పారిశ్రామిక విధానం ముసాయిదాలో పొందుపర్చిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింయకు వివరించారు. ఈసమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టిజి.భరత్, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, సియం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, పరిశ్రమల శాఖ కమిషనర్ సిహెచ్.శ్రీధర్, ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గత ఐదేళ్లలో క్రీడలకు అన్యాయం జరిగింది

**విజయవాడ మేజర్ న్యూస్ :**రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్ గా వచ్చే ఐదేళ్లలో తయారు చేస్తామని, అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, క్రీడాకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార సంస్థ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించిన అనంతరం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆవరణలోని శాప్ సమావేశ మందిరంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందని, చివరలో ఆడుదాం ఆంధ్రా అంటూ అబాసుపాలు కార్యక్రమం నిర్వహించి, అందులో కూడా రూ. 120 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ఆధారాలను సేకరిస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. అమరావతి పేరుతో వచ్చే ఐదేళ్లలో ఐపీఎల్ క్రికెట్ జట్టును ప్రమోట్ చేయనున్నమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గల్లీ నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు క్రీడల ప్రోత్సహకానికి కృషి చేస్తామని తెలిపారు. క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించి వారిలో క్రీడాసక్తి పెంపొందించి ఉత్తమ క్రీడాకారులుగా రాణించేలా చర్యలు తీసుకుంటామన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా అవసరమైన క్రీడా మైదానాలు, స్టేడియంల నిర్మాణానికి పెద్దపీట వేస్తామన్నారు. క్రీడా వికాస కేంద్రాలు, గ్రామ స్థాయిలో క్రీడల నిర్వహణ, ప్రోత్సాహంపై సీఎంతో చర్చిస్తామన్నారు. అలాగే క్రీడాకారులకు నకిలీ సర్టిఫికెట్ల వల్ల నష్టం జరుగుతుందని తమ దృష్టికి వచ్చిందని, సర్టిఫికెట్ల కుంభకోణంపై విచారణ చేసి అసలైన క్రీడాకారులకు పూర్తి న్యాయం చేస్తామన్నారు. క్రీడలకు ప్రధాన్యత ఇవ్వడంలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా లేకుండ విద్యార్థులు ఆడుకోవడానికి ఒక గంట సమయం కేటాయించేలా టైం టేబుల్ ఏర్పాటు ఉండేలా ఆదేశాలు ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పారు. అలాగే క్రీడామైదానాలు లేని ప్రైవేటు పాఠశాలలకు నోటీసులు ఇస్తామని, అవసరమైతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం సాధించాలంటే క్రీడలు జీవితంలో భాగం కావాలన్న నినాదమే లక్ష్యంగా ముందుకు సాగుతామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి పెర్కొన్నారు. క్రీడాపరంగా ప్రధాన సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. దేశ బడ్జెట్ లో క్రీడలకు ప్రాధాన్యత ఉంటుందని, సీఎం చంద్రబాబు సహకారంతో మన రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని అని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఏపీలో గోపిచంద్ వంటి మేటీ క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు అకాడమి ఏర్పాటుకు తోడ్పాడు అందించడంతో దేశం గర్వించే క్రీడాకారులను తయారుచేయగలిగారని, అదేవిధంగా అమరావతి, వైజాగ్ లలో అకాడమి ఏర్పాటుకు చంద్రబాబు భూమి కేటాయిస్తే గత వైసీపీ ప్రభుత్వం దానిని తుంగలో తొక్కి క్రీడలకు అన్యాయం చేసిందన్నారు. కొత్త స్పోర్ట్స్ పాలసిపై సీఎం చంద్రబాబుతో చర్చించి త్వరలోనే విడుదల చేస్తామన్నారు. రాష్ట్రంలో అనుమతి లేని క్రీడా అకాడమీల అనుమతులు రద్దు చేస్తామని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నిర్వహణ కార్పొరేషన్ పరిధిలో ఉందని, దీంతో గత ప్రభుత్వం కేవలం రాజకీయ కార్యక్రమాలకు ఎక్కువగా ఉపయోగించిందని, శాప్ పరిధిలోకి వచ్చే విధంగా కార్పొరేషన్ అధికారులతో చర్చిస్తామన్నారు. అలాగే పే అండ్ ప్లే జీవో వల్ల ఇబ్బందులుంటే దానిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి రాంప్రసాద్ అన్నారు. సమావేశంలో శాప్ అధికారులు పాల్గొన్నారు.

# నిర్దిష్టమైన స్పష్టతతో అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వండి

■ జాయింట్ కలెక్టర్ నిధి మీనా



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను పారదర్శకంగా నిర్దిష్టమైన స్పష్టతతో అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా అధికారులను సూచించారు. కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ నిధి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శుభం కుమార్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల డిఎం. జి. వెంకటేశ్వర్లు, కెఆర్ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ. కిరణ్మయి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నిధి మీనా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై అలసత్వం ప్రదర్శించకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారుడు ఎదుర్కొం టున్న సమస్యలను బాధ్యతతో పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయి అధికారుల సమన్వయంతో అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 141 అర్జీలు అందగా.. వీటిలో రెవెన్యూ-35, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి-37, పంచాయతీరాజ్-7, పోలీస్-21, డీఆర్డీఏ-9, అటవీ శాఖ -1, వైద్యఆరోగ్యం-1, సర్వే సెటిల్మెంట్-4, సహకార శాఖ-2, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం-1, విద్య-1, గృహ నిర్మాణం -2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్-2, ఏపీఎస్ఆర్టీసీ-1, బీసీ వెల్ఫేర్-1, స్కిల్ డెవలప్మెంట్ -1, సివిల్ సప్లై-8, కాలేజ్ ఎడ్యుకేషన్-1, ఉపాధికల్పన -2, ఆర్ డబ్ల్యు ఎస్-1, కాలుష్యం -1, రహదారులు-భవనాలు-1, బ్యాంకు రిలేటెడ్ -1 మొత్తం 141 అర్జీలు స్వీకరించగా వాటిలో 75 అర్జీలను స్వయంగాను, 66 ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ నిధి మీనా తెలిపారు.

# రెవెన్యూ సదస్సులు సమర్థవంతంగా నిర్వహించాలి

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** జిల్లాలో రెవెన్యూ సదస్సులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ సదస్సుల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సోమవారం రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్లో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఈనెల 15 నుండి రెవెన్యూ సదస్సులు నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకోవాలని, రెవెన్యూ సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ విధివిధానాలు పాటించాలన్నారు. మొదట రీ సర్వే చేపట్టని గ్రామాల్లో, చిన్న గ్రామాల్లో, పెద్దగా భూ సమస్యలు లేని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఒక్కొక్క రెవిన్యూ సదస్సుకు మధ్యలో రెండు మూడు రోజుల గ్యాప్ ఉండేలా చూడాలన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడానికి ముందుగా రెవిన్యూ టీములు గ్రామంలో పర్యటించి స్థానికంగా భూ సమస్యలు గుర్తించాలని, వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యల గురించి అవగాహన కల్పించుకోవాలని అన్నారు. గ్రామ సదస్సులు నిర్వహణలో వచ్చే సమస్యలను ముందుగా ఊహించి ఆలోచించి ఆయా సమస్యలకు ఎండార్స్మెంట్లు ఎలా ఇవ్వాలి ముందుగా స్టాండర్డ్ ఫార్మేట్ తయారు చేసుకోవాలని సూచించారు. అర్జీదారునికి అర్థమయ్యే రీతిలో తెలుగులో స్పష్టంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని, వారి సమస్య ఎన్ని రోజులకు పరిష్కారం అవుతుందో పేర్కొనాలని, ఈ విధానం చాలా సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తుందన్నారు. గ్రామాల్లో ముఖ్యంగా పార్టిషన్స్, సబ్ డివిజన్స్ సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, ఇలాంటివి పార్టిషన్, సబ్ డివిజన్ చేసి అర్జీ క్లోజ్ చేయవచ్చన్నారు. డిఆర్ఓ ఇంచార్జ్ శ్రీదేవి మాట్లాడుతూ గ్రామసభ నిర్వహించునపుడు కౌంటర్స్ ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బందర్ ఆర్డీవో ఎం వాణి, బంటుమిల్లి, మచిలీపట్నం, గుడివాడ, కంకిపాడు, పెనమలూరు తాసిల్దార్లు జూమ్ కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.



## అమ్మవారి ఉచిత అన్నదానం

### భక్తులకా? అధికారులకా? సిబ్బందికా?

**పెనుగంచిప్రోలు ఆగష్టు 12 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వేంచేసేసిన శ్రీ తిరుపతమ్మ దేవస్థానం సన్నిధిలో భక్తుల కొరకు ఉచిత భోజన సౌకర్యం భక్తులు సమర్పించిన విరాళాలతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించడం జరిగిందనే విషయం తెలిసిందే. అయితే కొందరు పర్మినెంట్ ఎంప్లాయిస్ ఉచిత భోజనాన్ని భక్తుల కొరకు కాకుండా వీరే కొంత మంది దేవాలయం లో పనిచేస్తున్న స్లీపర్ల చేత వారి చాంబర్లకు తెప్పించుకొని భోజనం చేస్తున్నారు. భక్తులు మనోభావాలు దెబ్బతినే విధంగా అధికారులు, సిబ్బంది ప్రవర్తిస్తున్నారనే విషయాన్ని ఈవో దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని ఆలయ పాలకవర్గ సభ్యులు బెజవాడ శ్రీనివాసరావు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు దేవస్థానంలో జరగకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# బడేకి ఘన సత్కారం



**విజయవాడ, ఆగస్టు 12, మేజర్ న్యూస్ :** సీనియర్ జర్నలిస్ట్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూ ఢిల్లీ సంఘ కార్యదర్శి, " పెన్ " రాష్ట్ర సంఘ అధ్యక్షులు బడే ప్రభాకర్ను ఎన్యుజె (ఐ) ఘనంగా సత్కరించింది. శని, ఆదివారం రెండు రోజులపాటు బీహార్ స్టేట్ సాసారం జిల్లా కేంద్రం లోని గోపాల్ నారాయణ సింగ్ యూనివర్సిటీ ప్రాంగణంలోని ఆడిటోరియంలో నిర్వహించిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ జాతీయ సమావేశాల్లో ఈ మేరకు సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ మాలిక్, సురేష్ శర్మ చేతుల మీదుగా శాలువాతో సత్కరించి సంఘ జ్ఞాపికను బహుకరించారు. జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలలో విరివిగా పాల్గొని విశేష సేవలందిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని సంఘపరంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధులుగా బీహార్ విధానసభ స్పీకర్ నందకిషోర్ యాదవ్, కర్మిక శాఖ మంత్రి సంతోష్ కుమార్ సింగ్, గోపాల్ నారాయణ సింగ్ యూనివర్సిటీ ఛాన్సలర్ గోపాల్ నారాయణ సింగ్ తదితరులు హాజరైన ఈ సమావేశాలకు ఆంధ్రప్రదేశ్ నుంచి జాతీయ కౌన్సిల్ సభ్యులు సింహాద్రి కృష్ణ ప్రసాద్, డా. కేవీవీవీ సత్యనారాయణ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘ నేతలు తాడి రంగారావు, బద్దం సుమలత, కోట సుబ్బారావు, అన్నం శివరామకృష్ణ తదితరులు పదిమంది ప్రతినిధులు బృందం ఈ సమావేశాల్లో పాల్గొన్నారు.

## రాజకీయాల్లో నైతిక విలువలకు కట్టుబడి ఉండాలి



మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**గన్నవరం, ఆగస్టు 12, మేజర్ న్యూస్ :** రాజకీయ నాయకులు నైతిక విలువలకు కట్టుబడి ఉండాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు సూచించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా సోమవారం సాయంత్రం ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణ భారత్ ట్రస్టులో వెంకయ్య నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యార్లగడ్డను సాదరంగా ఆహ్వానించిన వెంకయ్య నాయుడు దాదాపు గంటన్నర సేపు వారిద్దరూ వివిధ అంశాలపై మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా రాజకీయాల్లో ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదోతెలియచేస్తూ వెంకయ్యనాయుడు ఎమ్మెల్యే యార్లగడ్డకు పలు సూచనలు ఇచ్చారు. రాజకీయాల్లో నైతిక విలువలతో పాటు మానవతా విలువలకు కట్టుబడి ఉండాలని, కులమతాలకతీతంగా ప్రభుత్వ నిబంధనలు మేరకు ప్రతి ఒక్కరికి పనులు చేసి పెట్టి మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. గత కొంతకాలంగా రాజకీయాల్లో బూతులు మాట్లాడటం ఫ్యాషన్గా మారిందని దీన్ని ప్రజలు కూడా చిత్కరించుకున్న విషయం మొన్నటి ఎన్నికల్లో స్పష్టమైందన్నారు. అందరితో మమేకమవుతూ ముందుకు సాగితే భవిష్యత్తు ఉంటుందని వివరించారు. కమిట్మెంట్తో పనిచేస్తే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని వెంకయ్య నాయుడు తెలిపారు. మాతృభాష అభివృద్ధికి కృషి చేయాలని యార్లగడ్డ కు సూచించారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించటంతో పాటు, తగు సూచనలు సలహాలు ఇవ్వాలని వెంకయ్య నాయుడును యార్లగ్గడ కోరారు. యార్లగడ్డ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఆయన నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 77 ఫిర్యాదులు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఆదేశాలు మేరకు సోమవారం అడ్మిన్ డి.సి.పి. ఎం.కృష్ణమూర్తి నాయుడు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితుల నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 77 ఫిర్యాదులపై బాధితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్దుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 13, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 15, భూవివాదాలకు సంబంధించినవి 05, వేధింపులకు సంబందించి 06, వివిధ మోసాలకు సంబంధించినవి 27, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 11, మొత్తం 77 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.శ్రీ ఎం.కృష్ణమూర్తి నాయుడు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999